
అఖండ భారత్

పై ఓ వివరణ - బై వారణాసి ఉమా శ్రీరామ కృష్ణ అఫ్ అమరావతి





KAZAKHSTAN
MONGOLIA
N
W
E
S
UZBEKISTAN
KYRGYZSTAN
Caspian Sea
TURKMENISTAN
TAJIKISTAN
CHINA
AFGHANISTAN
Indus
TIBET
IRAN
PAKISTAN
Brahmaputra
Yamuna
Ganga
NEPAL
Indus
BHUTAN
Percian Gulf
Gulf of Oman
INDIA
BANGLADESH
Irrawaddy
UAE
Narmada
MYANMAR (BURMA)
OMAN
Godavari
LAOS
Arabian Sea
Bay of Bengal
Krishna
THAILAND
CAMBODIA
VIETNAM
SRI LANKA
AKHAND BHARAT
Current Country Boundary
Akhand Bharat
MALAYSIA
INDONESIA
INDIAN OCEAN
Projection - wgs84 World Mercator



Pakistan-occupied Kashmir
पाक अधिकृत काश्मीर 1948
Aksai Chin - captured by China
अक्षय चीन चीन का कब्जा 1962
कब-कब बंटा भारत...
(History of when India was divided)
अफगानिस्तान 1876
Afghanistan
जम्मू काश्मीर
Jammu & Kashmir
पाकिस्तान 1947
Pakistan
तिब्बत 1914
Tibet
Nepal
नेपाल 1904
Bhutan
ब्रह्मदेश (म्यान्मार) 1937
Burma
Bangladesh
(15 August)
15 अगस्त
अखण्ड भारत
("Undivided India")
("Day of Determination", or "Oath Day")
सकल्प-दिवस
हर राष्ट्रभक्त का स्वप्न
(Every patriot's dream)
Sri Lanka

అఖండ భారత్ -01   08-11-25

"అఖండ భారత్" అనే విషయం మీద ఏదన్నా రాయమని , ఒకరు నన్ను అడిగారు . అందుమీద ఇప్పుడు ఆ దారి తొక్కుతున్నాను .

భారతీయ విద్వాంసులు కొందరు భారత దేశములో పుట్టి ప్రవహించిననదులు, అవి సాగిన మార్గము లేదా సారవంతము చేసిన భూమి మొత్తమూ భారత దేశమే అవుతుంది అనే ఊహను, -- . అట్లాగే ఇతర దేశాలలో పుట్టి భారత్ లోకి వచ్చిన నదులు వున్నపుడు { ట్రాన్సు బౌండరీ నదులు అని వ్యవహరిస్తారు } - ఆ నదుల జన్మ భూమి కూడా భారత దేశానికే చెందిన భూమి ఏ అవుతుంది అనే వూహను చేశారు . ఈ ఊహల ఆధారంగా అఖండ భారత్ అనే మాట పుట్టింది .

ట్రాన్సు బౌండరీ నదులలో కొన్నింటి గురించి

ఒకటి Indus River: ఇది Tibetan పీఠభూమిలో పుట్టి లడఖ్ మీదగా ఇండియాలోకి అక్కడనుండి నేటి పాకిస్తానుకు వెళ్ళుతుంది .
రెండు- బ్రహ్మ పుత్రనది Brahmaputra River: టిబెట్ లో Yarlung Tsangpo అనే పేరున బయలు దేరి , Arunachal Pradesh. Assam కుండా నేటి బాంగ్లాదేశ్ కు వెడుతుంది .
మూడు Sutlej నది టిబెట్ లో పుట్టి .ఇండియాలోకి వస్తుంది .
నాలుగు -Gandak నది నేపాల్ భూభాగపు   హిమాలయలలో పుట్టి ఇండియాకి వస్తుంది .
ఐదు - Ghaghara River: Karnali అనే పేరున నేపాల్ లో పుట్టి , భారత దేశము వచ్చి గంగలో సంగమిస్తుంది
ఆరు -Rapti River: నేపాల్ యొక్క   హిమాలయ ప్రాంతాలలో పుట్టి ఇండియాకి వస్తుంది .

ఇలా నదులు ఎక్కడో జన్మించి భారత్ లోకి వచ్చినపుడు ఆభూములను కూడా భారత్ కోసం సాధించాలని భావించిన మనపూర్వీకులు అఖండ భారత్ అనే మాటను వాడారు. నేపాల్ టిబెట్ వంటివి ఒకప్పటి భారత భూభాగాలు కావా అనే సందేహం రావచ్చు . చెరిత్రకు అందినంత వరకూ అవి ఎప్పుడూ భారత భూభాగాలు కాదు . దీని పై వివరణ మునుముందు వస్తుంది }

"అఖండ భారత్" అనే భూభాగము ఏదీ లేదని చెరిత్ర చెపుతున్నది .వేరు వేరు రాజకీయాకారణాలతో అఖండ భారత్ అనే మాట మరల మరల పురుడు పోసుకుంటున్నది .   అశోకుని పాలన లో వున్నప్పటి నాటి భారత భూ భాగాన్ని రెఫెర్ చేయటానికి -- అఖండ భారత్ అనే మాటను తరచూ వాడుతారు . దీనిని భారత ప్రభుత్వమూ కూడా అంగీకరించి - అందుకు తగ్గట్లు మ్యాప్ లు ఇచ్చింది.

మననుచివరిగా పాలించిన బ్రిటీష్ వారు అఖండ భారత్ అనేది ఏదీ గుర్తించక - తమ అధికార ప్రాబల్యము సాగిన భూమి అంతా అఖండ భారత్ అనే భావన కల్గించారు .కానీ అఖండ భారత్ అనే పేరు మీద వీరు ఏ మ్యాప్ లు వేయలేదు .

నాతో మాట్లాడిన వారు మంగోలియా కూడా అఖండ భారత్ లోని ఒక భాగము అన్నారు . మంగోలియా లో విష్ణు మూర్తి టెంపుల్ వుంది కాబట్టి అది అఖండ భారత్ లో భాగము అని అయన భావన . నిజానికి విష్ణు మూర్తి ఆరాధనా ఏదీ మంగోలియాకి తెలియదు . బుద్దిస్టులు భారతీయులు కదా ? వీరు చైనా తరువాత మంగోలియా వెళ్లి అక్కడ విష్ణువు పోలికతో బుద్దుడి విగ్రహాలు రూపొందించారు .ఇది నిజమా ? ఉదాహరణకు శయనించి వున్నా బుద్ధుడిని పద్మనాభుని వాలే చూపుట వున్నది. ఇది మా ఉండవల్లి గుహలలో కూడా చూడవచ్చు . {నావివరణ - దేముడు శయనించి వున్నపుడు ఎలా ఉంటాడు ? అనే వర్ణన హిందూ మతములో విష్ణువు గురించి వున్నది . బుద్దిస్టు శిల్పులు కూడా తమ బుద్ధుడు శయనించి ఉన్నట్లు చూపాలి అనుకున్నపుడు - విష్ణుమూర్తిపై జరిగిన వర్ణనలనే బుద్ధుడు శయనించి ఉన్నట్లు చూపటానికి వాడుకుంటూ వుంటారు . వివరాలు వేరే విధంగా చెక్కితే -అది చూసి ఇది శయనించి వున్నా దేముని బొమ్మ కాదు మనిషేను అనుకోవటానికి ప్రజలకు వీలువుంది కదా ? అనే ఆలోచన ఏ దీనికి కారణంగా ఉంటుంది. }
ఇట్లాంటి , హిందూ మత చిహ్నాలు ఎక్కడ కనపడినా ఆ ప్రాంతమంతా పూర్వపు అఖండ భారత్ లో ని భాగమే అని వాదించే వారు జన్మించారు . అఖండ భారత్ ను సృష్టిస్తే ప్రపంచం లో సగం జనాన్ని హిందూ మతం వేపు మళ్లించి నట్లే అని భావించే వారు అఖండ భారత్ ను ఊహించి అది సాధించాలని ఉద్దేశిస్తూ వున్నారు .
ఇంకొక అయన ఎవరో భారతీయులు స్వర్గము అని పేర్కొన్నది నేటి మంగోలియా గురించే అనే వాదన చెప్పారు . కానీ ఇదే పద్దతిలో నరకము అనేది భాలనా చోట వున్నది అని ఎవరూ చెప్పలేదు . స్వర్గం నిజంగా వున్నది అని నమ్మినకొద్దీ - దాని భూభాగాలు రక రకాలచోట నిర్ణయం చేసి సంతోషించే వారు వున్నారు .చివరికి దానిని తెచ్చి అఖండ భారత్ లో కలిపేస్తూ వున్నారు . ఇట్లా కాక ఇతిహాసాల ద్వారా తమకు పరిచితమైన ప్రాంతాల పేర్లు అన్నీ కూడా భారత దేశానికి చెందినవే అనుకునే వారు కూడా వుంటారు . ఇట్లా - ఈ అఖండ భారత్ అనే పదము బలము పుంజుకుంది. మంగోలియా భారత్ యొక్క భూభాగము అని అఖండ భారత్ అనే మాటలు పలికే వారు కూడా అనలేదు . వ్యక్తులు తమ కు వుండే స్వేచ్ఛ కొద్దీ అన్నారు అంతే .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

అఖండ భారత్ { పార్ట్ -02 } 09-11-25

ఒక నది భారత దేశములో పుట్టి ఆపై అది దేశము దాటి ప్రవహించిన చొ , ఆ భూభాగము అంతా కూడ , భారత దేశమే అవుతుందని - అలాగే ఏదన్న ఒకనది భారత దేశము యొక్క వెలుపల పుట్టి - భారతదేశములోకి వచ్చి ప్రవహించిన చొ - ఆ నది పుట్టిన భూభాగము కూడ భారత్ యొక్క భూభాగమే అవుతుంది అంటూ - మనపూర్వీకులు ఒక ఆలోచన చేశారని - దాని ప్రకారమే అఖండ భారత్ అనే పదానికి రూపకల్పన జరిగిందని దీనికి ముందు భాగంలో చెప్పాను - ఇక్కడ నా వివరణ - ఈ ఆలోచన చేయటం ద్వారా మన ప్రాచీన భారతీయులు -విదేశాలకు భారత దేశానికీ మధ్య ఒక కచ్చితమైన సరిహద్దులు నిర్ణయింప

చూసారు అని నేను భావిస్తాను .అంటే భారత దేశపు యొక్క సరిహద్దులను సముద్రము నిర్ణయించని చోట - ఆ సరి హద్దులులను వివిధ నదుల యొక్క జన్మ స్థలాలు నిర్ణయించాలి అని కోరుకున్నారు అని. ఎట్లాగంటే - ఆఫ్గనిస్తాన్లోని కాబూల్ నది పుట్టిన చోటు వరకూ వున్న భూభాగము మన భారత్ ది - ఆ తరువాతది వాళ్ళది అన్నట్లు -లేదా నేపాల్ మరియూ టిబెట్ లలో జన్మించిన భలానా నది యొక్క జన్మ భూమి వరకూ వున్న భూభాగము భారత్ ది - అక్కడనుండి వారిది అని చెప్పినట్లు } మన పూర్వీకులకు ఆ దేశములో భలనా నది వున్నది అని ఎట్లా తెలుస్తుంది ? అది భారత్ లోకి వచ్చి ప్రవహించినపుడే కదా అనికూడా ఆలోచించాలి .

ఈ "నదుల" సిద్ధాంతమును బలపరిచే ది ఐన "కాబూల్"నది గురించి తెలుసుకుందాము . "ది కాబుల్ రివర్" అనేది నేటి ఆఫ్గనిస్తాన్ లో పుట్టి నేటి పాకిస్తానులోకి ప్రవహిస్తూ ఉంటుంది .నేటి పాకిస్తాను అంటే ఒకప్పటి భారత భూభాగమే కదా ? ఇట్లా ఆఫ్గనిస్తాన్ లో పుట్టి భారత్ లోకి ప్రవహించిన కాబూల్ నది వల్ల - ఆఫ్గనిస్తాన్ కూడా అఖండ భారత్ లోని ఒక భూభాగంగా భావింపబడింది . ఇది ఒక వేరే ఇంకో కోణం కూడా వుంది - అశోకుని కాలము నాటి ఒక కుడ్య చిత్రములో , ఆఫ్గనిస్తాన్ తో కూడిన భారత్ ను చూపారు .{ దీని పై వివరణ మునుముందు వస్తుంది }
"ది కాబుల్ రివర్ " - ఆఫ్గనిస్తాన్ లో జన్మించి నేటి పాకిస్తాన్ లోకి ప్రవేశించి , ఇండస్ రివర్ సిస్టంలో లో కలిసి చివరికి అరేబియా సంద్రం లో కి పోతుంది . ఇండస్ రివర్ మరియూ దాని సంస్కృతివల్ల మనకు ఇండియా అని పేరు . ఇట్లా చూసినపుడు - ఇండస్ నది లో కలిసిన నదుల జన్మ స్థలము ఉన్న దేశాలు అన్నీ కూడా అఖండ భారత్ కు చెందిన భూ భాగాలే అని మన పూర్వీకులు భావించి వ్యవహరించారని మనము అను కోవచ్చు. కాబుల్ , నది పేరు న కాబూల్అనే నగరం ఏర్పడి ఆఫ్గనిస్తాన్ కు ముఖ్య పట్నం గా వున్నది .{ ఈ కాబుల్ నది మీద మరికొంత వివరం ఇండస్ లేదా సింధు నది మీద రాసిన వ్యాసంలో ఇచ్చాను }

అఖండ భారత్ అనే ఊహతో మ్యాప్‌ల సృష్టించిన వారి ప్రకారం -ఆఫ్గనిస్తాన్ - పాకిస్తాను - నేపాల్ - టిబెట్ ,భూటాన్ - , బర్మా , దేశాలుఅఖండ భారత్ వున్నవి .

పై లిస్టులో బర్మా వున్నది . మరి పైన చెప్పిన నదుల సిద్ధాంతము ప్రకారము బర్మాలో పుట్టి భారతదేశములోకి వచ్చే నది లేదా భారత్ లో పుట్టి బర్మా లోకి పోతున్న నదులు ఉండాలి కదా ? అట్లా ఉన్నవా ? అంటే వున్నవి . {"Burma" అన్నా "Myanmar" అన్నా - రెండూ ఒక్కటే }

బర్మాలో ఈ నది పేరు "The Kolodyne లేదా {Kaladan)కలదాన్ నది - భారత్ లో కి వచ్చినాక ఈ నది పేరు Chhimtuipui { చ్చిమ్ టూపీ /లేదా చిమ్టుయిపుయ్), -ఈ నది వల్ల , బర్మా కూడా అఖండ భారత్ లో ఒక భూభాగంగా ఉండవలెనని భావింపబడినది

..చిష్టుయిపుయ్ నది భారత్ లోని మిజోరాం రాష్ట్రము లోకి వచ్చి తిరిగి బర్మాలోకే వెళ్లి పోతుంది .ఇట్లా వచ్చి అట్లా మళ్ళా వెనిక్కి వెళ్లి పోయే లక్షణమున్న అరుదైన నదులలో ఇది ఒకటి .
ఇది కాక The Tizu అనే మరొక నది వున్నది . ఇది మనఇండియా యొక్క నాగాలాండ్ లో పుట్టి బర్మా లోకి వెళ్లి అక్కడ , చిద్విన్ నదికి ఉపనదిగా మారుతుంది . ఇలాగే ది ఇంఫాల్ రివర్ , అనే మరొక నది వున్నది . ఇంఫాల్ నదికి మణిపురి నది అని మరొక పేరు . ఇది ఇండియాలో పుట్టి మయన్మార్ లోకి వెడుతుంది .వెళ్లి అక్కడి Myittha అనే నదిలో కలుస్తుంది .ఈ రెండూ కలిసి మయన్మార్ కి ముఖ్య నది ఐన Irrawaddy అనే నదికి ఉపనదిగా మారుతాయి .
నదుల ప్రయాణము భూమికి మనిషికి గల అనేక సంబంధాలను నిర్ణయిస్తూ ఉంటుంది

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి .





Images of kabul river flow path



Above is Chhimtuipui { చ్చిమ్ టూపీ /లేదా చిమ్టుయిపుయ్), నది

అఖండ భారత్ -03   11-11-25

అఖండ భారత్ అనే పేరు తో పాటుగా , అఖండ భారత్ కు చెందిన జెండా కూడా వున్నది . ఈ జెండా కింద ఆఫ్గనిస్తాన్ - పాకిస్తాను - నేపాల్ -   టిబెట్ ,భూటాన్ - , బర్మా , దేశాలు వున్నవి అని ఊహింప బడింది .

నదుల పుట్టుక మరియూ పారుదల ఆధారంగా అఖండ భారత్ కు చెందుతావి అని భావించ పడిన పై   దేశాలు- మనపై బ్రిటిష్ వారి పాలన నాటికి ఎట్లా వున్నవి అనే దాని గురించి కూడా తెలుసుకుంటే అఖండ భారత్ అనేది ఒక రాజకీయపు ఆలోచన ఏ అని తేలుతుంది .

.

మొదటిగా ఆఫ్గనిస్తాన్ గురించి-- ఇండియా లాగా ఆఫ్గనిస్తాన్ బ్రిటిష్ వారి పాలనలో ఉన్న భూభాగము కాదు. 1878 నుండి 1880 వరకూ "సెకండ్ ఆంగ్లో -ఆఫ్ఘన్ వార్" అనే యుద్ధము జరిగింది. ఆఫ్గనిస్తాన్ మీదుగా రష్యా భారత దేశము కు వచ్చి - ఇండియాని విముక్తము చేసి ఇక్కడి తన పాలనకు ఎప్పుడైనా సరే మంగళ హారతి పాడవచ్చునని బ్రిటన్ కు ఓ భయం ఉండేది . ఈ భయంతో, ఆఫ్ఘన్ లో ప్రత్యక్షంగా ఏమిజరుగుతుందో చూసి తనకు నివేదికలు ఇవ్వటానికి అని - బ్రిటన్ తన ప్రతినిధులను కాబూల్ లో ఉంచటానికి ప్రతిపాదించింది . దీనికి ఆఫ్గనిస్తాన్ తిరస్కరించింది . కానీ రష్యానుండి వచ్చిన ప్రతినిధులు కాబూల్ లో ఉంచటానికి   అనుమతించింది . బ్రిటను దీనికి కోపగించుకొని ఆఫ్గనిస్తాన్ మీద

యుద్ధము చేసి గెలిచింది . ఆఫ్ఘనిస్తాన్ యొక్క రాతి నేలలు విసిరే సవాళ్ల దృష్ట్యా , రష్యా తన సైన్యమును బ్రిటన్ కు వ్యతిరేకంగా ఆఫ్ఘనిస్తాన్ కు పంప లేక పోయింది. ఇహ బ్రిటన్ కూడా ఆఫ్ఘనిస్తాన్ యొక్క రాతి నేలల వల్ల తనకేమీ ప్రయోజనము లేదని అలోచించి , యుద్ధములో గెలిచి కూడా ఆఫ్ఘనిస్తాన్ లో తన వలస రాజ్య పాలన పెట్టలేదు . కాక పోతే ఆఫ్ఘనిస్తాన్ యొక్క విదేశాంగ విధానములో తాను తల దూర్చే విధంగా ఆఫ్ఘనిస్తాన్ తో ఓ ఒప్పందం చేసుకొని ఆఫ్ఘనిస్తాన్ లో నే మకాం పెట్టింది . ఈరకంగా బ్రిటన్ ఆఫ్ఘనిస్తాన్ ను కంట్రోల్ లోనికి తీసుకుంది . భారత్ లోని బ్రిటన్ ప్రభుత్వము ఆఫ్ఘనిస్తాన్ వ్యవహారాలు చూస్తూ ఉండేది . తిరిగి 1919 లో మూడవ బ్రిటన్ -- ఆఫ్ఘనిస్తాన్ యుద్ధము జరిగి - ఆఫ్ఘనిస్తాన్ తిరిగి స్వాతంత్రము పొందింది . ఎట్లా చూసిన కూడా ఆఫ్ఘనిస్తాన్ బ్రిటన్ వారి వలస రాజ్యము కాలేదు . అక్కడ బ్రిటిష్ ఇండియా పాలనా ఏదీ కూడా జరగనందున ఆఫ్ఘనిస్తాన్ - VIA బ్రిటన్ పాలనా ద్వారా అనుకున్నా కూడా, ఆఫ్ఘనిస్తాన్ అఖండ భారత్ లోకి రాదు . కాబూల్ నది పుట్టుక ప్రవాహము ఆధారంగానే ఇది అఖండభరత దేశములో ని ఒక భాగంగా కొందరు భారతీయులచే భావింపబడింది - అనే సిద్ధంతమే దీనికి పునాదిగా నిలుస్తున్నది .

ఇహ భారత్ ప్రజలు స్వతంత్ర సమరం చేసేటపుడు - కనీసం బ్రిటన్ ను ఎదుర్కోవాలి అనే ఆలోచన కూడా లేకుండా- రష్యా భారత నాయకులకు ఎందుకని తన స్నేహ హస్తము అందించలేక పోయింది అంటే ? -ఆ నాడు వున్నా యుద్ధవిమానాలు - మిలిటరీ వాహనాలతో ఆఫ్ఘనిస్తాన్ ను దాటుకుని భారత్ కు రావటం రష్యాకు చాలా తిప్పల మారి పనిగా ఉంటుందని దడిచి రష్యా భారత్ కు సాయం గా రాలేక పోయింది . అనగా ఆఫ్ఘనిస్తాన్ భూభాగాము విసిరే సవాళ్లు రష్యా వారిని దడిపించాయి అని .

రష్యా కు భారత్ కి అతి పురాతన కాలం నుండీ మైత్రీ సంభందాలు వున్నాయి . అందువలన రష్యా వారు బ్రిటన్ వారి పై నేరుగా జోక్యం చేసుకోకుండా, బ్రిటన్ వారి వలస పాలనా విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడే ఫందాను ఎంచుకున్నారు . ఇలాంటి ఒత్తిడితో బ్రిటన్ భారత్ నుండి పైదొలగవచ్చని రష్యా వారు ఆశించారు . దీని పర్యవసానంగా ఇండియా తరఫున చైనా లో రాయబారిగా ఉన్న K. P. S. మీనన్ అనే వారు - రష్యా తరుఫున చైనా లో రాయబారిగా ఉన్న Apollon Petrov అనే వారు ఏప్రిల్-1947ఒక లెటర్ ని ఇచ్చి పుచ్చు కున్నారు . భారత్ రష్యాల మధ్య మైత్రీ సంభందాలు ఇంకా మెరుగు పడేందుకు కృషి చేయాలి అనే ఉద్దేశ్యం ఈ లేఖలో వుంది . చైనా కూడా బ్రిటిష్ వారి వలస పాలనలను వ్యతిరేకిస్తూ ఉండేది మరియూ ఇండియా పట్ల మైత్రీ భావంతోనే ఉండేది , కాబట్టి చైనా దీని పట్ల సానుకూల దృక్పధాన్ని చూపింది .ఇది - బ్రిటన్ కి ఒక హెచ్చరికగా ఉంటుందని కూడా చైనా ఆశించింది. ఇహ , బ్రిటన్ తాను భారత్ నుండి వెళ్లి పోయే ఉద్దేశ్యంలో వుంది కాబట్టి జరిగిన ఈ సంఘటనను పట్టించుకోలేదు .

అఖండ భారత్ లో ఒక భాగము అని వూహించబడిన ఆఫ్గనిస్తాన్ గురించి చెప్పుకుంటూ వస్తున్నాను . " ఆల్ -హింద్ " అనే అరబ్బీ లేదా పర్షియన్ మాట ఒకటి వున్నది . వర్తక వాణిజ్యాల కోసం ఆసియా ఖండము వచ్చే అరబ్బులు భారత దేశనికి చెందిన మతపు గుర్తులు , లేదా గుడులు, లేదా సంప్రదాయములు ఏవి కనపడినా ఆ కనపడిన ప్రతి భూభాగాన్నీ " ఆల్ -హింద్" లోని భాగముగా గుర్తించి పిలిచేవారు . వారి రాతలతో కూడా ఇదే పేర్కొనే వారు . అరబ్బులు ఆఫ్గనిస్తాన్ ని కూడా "ఆల్ -హింద్" లోని దేశముల లో చేర్చారు . దీనివల్ల కూడా ఆఫ్గనిస్తాన్ భారత్ లోని భాగమని భావన పురుడు పోసుకొని - అది సాధించ వలెనని తీర్మానాలు జరిగాయి .

ఆఫ్గనిస్తాను వారి కాబులు నది వచ్చి సింధు / ఇండస్ నదికి ఉపనదిగా మారుతూ వున్నది కదా ? దానిని బట్టి - ఇదంతా కూడ ఇది ఇండస్ అనగా ఇండియా భూమి యొక్క భిన్న భాగాలు అని భావించి కూడా అరబ్బులు ఆల్ -హింద్ అనే మాటను వాడారు. ఎట్లా వచ్చి - వీరు కూడా నదుల పుట్టుక వాటి ప్రయాణాల ఆధారంగానే ఆల్ -హింద్ మాటను పుట్టించారు . కాబుల్ నది ఆఫ్గనిస్తాన్ లోని హిందూకుష్ పర్వతాలలో ని Sanglākh వద్ద మొదలై కాబుల్ మరియూ జలాలాబాద్ మీదుగా నేటి పాకిస్తాన్ లోకి ఎంటర్ అవుతుంది. పాకిస్తాన్ లోని ఇండస్ నదిలో కలుస్తుంది .
మనము అనేక అదనపు విషయాలు తెలుసుకుంటూ ముందుకు సాగుదాము అనే లక్ష్యం పెట్టుకున్నాము కాబట్టి హిందూకుష్ పర్వతాలకి హిందువుల పర్వతాలు అని అర్థం ఎమన్నా ఉన్నదా? అని చూద్దాము . "Kush" అనే పదానికి మంచు అనే అర్థము వుంది . హిందూ కుష్ అనగా హిందూ దేశపు {హిమాలయాల వంటి} మంచుకలిగిన కొండలు అని చెప్పటానికి వీటిని హిందూ కుష్ పర్వతాలు అంటారు . "Hindu Kush" అనే మాటకు "killer of Hindus" అనే మరో అర్థం ఉన్నట్లు కూడా చెబుతారు . ఇండియా నుండి ప్రవేశించే హిందువులను ఈ పర్వతం చంపి వేస్తూ ఉంటుందన్న ఒక నమ్మకంతో వీటికి "హిందూ కుష్ " అనే పేరు పెట్టారు అని చెపుతారు .

ఆల్ హింద్ అనే మాటను బట్టీ , కాబుల్ నదిఇండస్ నదిలో కలవటం బట్టి ఏ కాక , ఇది హిందూ దేశపు భూభాగము అని అనుకోవటానికి మరొక చారిత్రక కారణం కూడా వుంది . మౌర్య చెక్రవర్తులు ఆఫ్గనిస్తాన్ లోని కొంత ప్రాంతాన్ని 321 BCE నుండి 185 BCE వరకూ ఏలుబడి చేశారు . .మౌర్య చెక్రవర్తి ఐన అశోకుని పాలనకు చెందిన గుర్తులుకూడా ఆఫ్గనిస్తాన్ లో లభించాయి.
ఈ రాజ్యపు భారతీయ ప్రజలు ఆఫ్గనిస్తాన్ లోకి ప్రవేశించకుండా అడ్డుకున్న కొండలే హిందూకుష్ కొండలు అని పేరు తెచ్చుకున్నాయి కావచ్చు .

ఆఫ్ఘనిస్తాన్ లోని భూభాగమైన Arachosia (మోడరన్ కాందహార్), Gedrosia (మోడరన్ బలోచిస్తాన్), Paropamisadae (గాంధార) లలో మౌర్య వంశము వారు తమ ఏలుబడి జరిపారు. చంద్రగుప్త మౌర్య చెక్రవర్తి పాలనజరుగుతున్నపుడు - సెలెయూక్స్ I నీకేటర్ అనే వానికి   చంద్రగుప్త మౌర్య కు మధ్య 303 BCE ప్రాంతంలో ఒక యుద్ధము జరిగింది . ఆ యుద్ధములో సెలెయూక్స్ I నీకేటర్ తో చంద్రగుప్త మౌర్య ఒక శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకుని , 500 ఏనుగులను బహుమానంగా సమర్పించాడు . సెలెయూక్స్ I నీకేటర్ వంశానికి చెందిన కన్యను   పెండ్లి చేసుకున్నాడు . అప్పటినుండీ భారత్ కు ఆఫ్ఘనిస్తాన్ కి మధ్య వున్నా సంభందాలు మరింత మెరుగైనాయి . ఎట్లా చేసీ మౌర్యులు ఆఫ్ఘన్ లోని తమ ఈ సామ్రాజ్యము ను కోల్పోకుండా వున్నారు కాబట్టి ఇది మౌర్య సామ్రాజ్యపు భాగము ఐ - ఆపై మౌర్య సామ్రాజ్యపు విస్తరించిన తీరు ఆధారంగా ఆఫ్ఘనిస్తాన్అఖండ భారత్ లోని భాగము ఐంది . "అఖండ భారత్ " అనే మాటను మొదటిగా 1937 వ సంవత్సరం లో జరిగిన హిందూ మహాసభ లో వాడారు .ఒకనాటి మౌర్య   సామ్రాజ్యాపు ఏలుబడి   కింద వున్న భారత దేశము గురించి ఆఫ్ఘనిస్తాన్ - గురించి అప్పుడు ఆ మాట వాడారు

ఆఫ్ఘనిస్తాన్ -బ్రిటిష్ వారి పాలన లో ఎన్నడూ లేకపోవటం వల్ల ఆ రకంగా అద్ది భారత భూభాగము అనటానికి వీలు కాదని ఇంతకు ముందే చెప్పాను.
ఇక్కడితో ఆఫ్ఘనిస్తాన్అఖండ భారత్ లోని ఒక భాగము అని అనుకోవటానికి - అనుకోక పోవటానికి గల పరిస్థితులు ఏమిటో అవి తెలిసాయి   .ఇదంతా నేను ఆఫ్ఘనిస్తాన్ ను వెనుకేసుకొస్తూ చెపుతూ వున్నానని మీకు తోచు ను కావచ్చు . కానీ అఖండ భారత్ అనేది ఒక వూహ జనితపు మాట అని, గతించిన చెరిత్ర మళ్ళా సాకారం కావాలని కోరుకోవటం తప్ప అందులో సత్యము లేదని చెప్పే ఉద్దేశ్యముతో ఇదంతా చెప్పాను."



Photo - hindukush mountain range

అఖండ భారత్ **-05 . 13-11-25**

ఈ భాగము మొదలు పెట్టేముందు ఒక మాట . అఖండ భారత్ -లో నేను చెప్పినట్లు Seleucus I Nicator మరియూ Chandragupta మౌర్య కు జరిగిన యుద్ధములో చంద్రగుప్త మౌర్య ఓడిపోలేదని- గెలిచాడని ఆ వ్యాసము పోస్ట్ చేసిన తదుపరి - ఒక పాఠకుడు తెలియ పరిచారు నేను Seleucus I Nicator ఏ గెలిచినట్లు తెలిపారు .నేను చెప్పినది తప్పు కావచ్చు నిజము కావచ్చు . అందువలన ఆ సంగతి పై మరలా వివరంగా రాస్తున్నాను . }

"అఖండ భారత్ " అనే మాటను మొదటిగా 1937 వ సంవత్సరం లో జరిగిన హిందూ మహాసభ లో వాడారు . మౌర్య సామ్రాజ్యాపు ఏలుబడి కింద వున్న భారత దేశము గురించి చెప్పటానికి - అని అప్పుడు "అఖండ భారత్ " అనే మాటను వాడారు . మౌర్య చెక్రవర్తులు ఆఫ్ఘనిస్తాన్ లోని కొంత ప్రాంతాన్ని 321 BCE నుండి 185 BCE వరకూ ఏలుబడి చేశారు . .మౌర్య చెక్రవర్తి ఐన అశోకుని పాలనకు చెందిన గుర్తులు ఆఫ్ఘనిస్తాన్ లోకూడా లభించాయి.

{ ఇచ్చటనుండీ మార్పుకు లోనైంది } ఆఫ్ఘనిస్తాన్ లోని కొంత భాగంలో చంద్రగుప్త మౌర్య చెక్రవర్తి పాలనజరుగుతున్నపుడు - చంద్రగుప్త మౌర్య కు సెలెయూక్స్ I నీకేటర్ Seleucus I Nicator కి మధ్య 303 BCE ప్రాంతంలో ఒక యుద్ధము జరిగింది . ఈ యుద్ధంలో చంద్రగుప్త మౌర్య విజయం సాధించాడు అనాలి . తన ఓటమికి ఫలితంగా Seleucus I Nicator కొన్ని ఆఫ్ఘన్ భూ భాగాలని చంద్రగుప్త మౌర్య కు వదిలి వేసాడు .{బాగా గమనించండి వదిలి వేసాడు అని చెరిత్రలో వుంది కానీ కోల్పోయాడు అని చెరిత్రలో లేదు } { అవి ఆరుచోసియా (మోడరన్ కాందహార్), గెడ్రోసీయ (మోడరన్ బలోచిస్తాన్), Paropamisadae (గాంధార) } చంద్రగుప్తుడుయుద్ధములో గెలిచి కూడా - యుద్ధాలకు ఉపయోగ పడే ఏనుగులు 500 సెల్యూసిడ్ నీకేటర్ కి బహుమతిగా ఇచ్చి {అంత పెద్ద బహుమతి ఎందుకిచ్చాడు ? అతడు ఓడినందుకా ? తాను ఓడించినందుకా ? } సెల్యూసిడ్ కూతురు ఐన హెలెనా ను పెండ్లి చేసుకున్నాడు {గెలిచినందుకు గానూ వారి ఇంటి అమ్మాయిని కానుక కింద పెండ్లి చేసుకున్నాడు ? కావచ్చు } ఏది ఏమో కానీ - ఈ పెండ్లి గురించి భారత చెరిత్రకారులు ఏమీ రాయలేదు . కానీ గ్రీకు వారు ఈ పెండ్లి జరిగినట్లు తమ చెయత్రలో రాయక తమ సాహిత్యం లో రాసుకున్నారు .దీని ఆధారం గ పెండ్లి జరిగినట్లు అది చంద్రగుప్త మౌర్య విజయానికి గుర్తు అన్నట్లు భారతీయులు భావిస్తారు . అసలు ఈ పెళ్లి జరిగిందా ? అనేది కూడా అనుమాన స్పదమే .అందువల్ల "చంద్రగుప్తుడు గెలిచాడు" అన్నది సందేహాస్పదం గా వున్నది .

సెలెయూక్స్ గ్రీకు వాడు . గ్రీకు వారు కూడా ఈ యుద్ధములో ఎవరు గెలిచింది స్పష్టంగా తమ చెరిత్రలో రాయలేదు .ఇలా ఒక విజయం మీద ఎలాంటి స్పష్టతా లేనపుడు - మౌర్యునికి దక్కిన భూభాగాల దృష్ట్యా - జరిగిన పెళ్లి దృష్ట్యా విజయాన్ని భారత్ వేపు మొగ్గించటం ధర్మం కదా అని భావించిన చెరిత్ర కారులు ఉండవచ్చు , అలాగే సెలెయూక్స్ కు దక్కిన భారీ బహుమానమైన 500 ఏనుగుల దృష్ట్యా - విజయాన్ని గ్రీకు వైపు మళ్లించటం మన ధర్మం కదా అని యోచించి న చెరిత్ర కారులూ ఉండవచ్చు . {నేను గ్రీకు వారి వైపు మొగ్గిన కధనాన్ని చదువుతూ రావటం వల్ల చంద్రగుప్తుడే సంధి/ మైత్రి కోసం పోయినాడు అన్నట్లు పొరపడి రాసాను } ఇక ఈ యుద్ధానికి చెందిన వివరాలు చాలా తక్కువ గా రాసి వున్నాయి కాబట్టి - ఈ యుద్ధములో ఎవరిపై ఎవరు నిజంగా విజయము సాధించారో ఎవరికీ స్పష్టం గా తెలీదు .మనము భారతీయులం కాబట్టి ఈ గెలుపు మనకు దక్కిందని సంతోషించటమే సమంజసం .

ఇంకొంచెము ముందుకు వెడితే -సెలెయూక్స్ నికేటర్ తనకు దక్కిన 500 వార్ ఏలెఫంట్స్ ను ఉపయోగించుకొని తన ప్రత్యర్థి ఐన Antigonus అంటిగొనుస్ సామ్రాజాన్ని అంతం చేసి తన Seleucid Empire ని ఏర్పరిచాడు . చంద్రగుప్తుడు తన పై గెలిచినందుకు, కాక , ఈ 500 ఏనుగుల కోసము అని , సెలెయూక్స్ నికేటర్ - చంద్రగుప్తుని తో , యుద్ధ ఆరంభం లోనో , యుద్ధానికి ముందుగానో మైత్రి చేసుకొని, తనకిందా వున్నా కొన్ని భూ భాగాలూ ఇచ్చి వేసి ఏనుగులను తీసుకొని ఉంటాడు .లేదా ట్రేడ్ చేసి ఉంటాడు . ఈ యుద్ధము జరిగీ జరగనట్లు వున్నందు వలన ఇందులో విజేతలు ఎవరూ అన్న విషయాన్ని గ్రీకు వారు రాసుకోకుండా వదిలి వేశారు . అలాగే పెండ్లి గురించి భారతీయులు రాసుకో లేదు .
ఇప్పుడు ఐదో భాగపు విషయాలు --
అఖండ భారత్ -05
అఖండ భారత్ అనే వూహ చిత్రంలో ని అఫ్ఘనిస్తాను తరువాత పాకిస్తానుగురించి - ఇది 1947 ఆగస్ట్ 15 ముందు రోజు నాటికి భారత్ లోని భూ భాగమే . 26 March 1971 న పాకిస్తాను నుండి బాంగ్లాదేశ్ ఏర్పడింది . అందువల్ల వీటి గురించి కూడా చెప్పుకోవటం అవసరం లేదు . వీటిని అఖండ భారత్ అనే గొడుగు కిందకు తేవాలంటే -కాల చెక్రాన్ని వెనక్కి తిప్పాల్సిందే .

మరి అఖండ భారత్ అనే గొడుగు కిందకి వచ్చిన నేపాల్ సంగతి ఏమిటంటే ? నేపాల్ భారతీయ మతాలు మరియూ సంస్కృతీ చే ఎక్కువగా ప్రభావితం కావటమే నేపాల్ ను అఖండ భారత్ లో ని ఒక దేశంగా భావించ బడేటట్లు చేసింది . ఇది ఎప్పుడూ కూడా భారత దేశము లోని ఒకప్పటి భూభాగము కాదు . కానీ భారత్ పెద్దలు అలా అని మాట్లాడుతూ వుంటారు . భారత్ పెద్దలు అట్లా అన్నపుడల్లా నేపాల్ తన అభ్యంతరాలను తెలుపుతూ ఉంటుంది .1816, లో బ్రిటన్ మరియూ నేపాల్ ఒక మైత్రీ ఒప్పందం జరుపుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా తాను నేపాల్ యొక్క స్వతంత్రములోతాను జోక్యం చేసుకోనని బ్రిటన్ ప్రకటించింది . 1923

లో ఇదేవిషయాన్ని బ్రిటన్ మరొక సారి ధ్రువపరిచింది .బ్రిటిష్టి వారు తయారు చేసిన బ్రిటిష్ - ఇండియా మ్యాప్ లలో నేపాల్ ఉండదు . అందువల్ల ఇది అఖండ భారత్ లో భాగం కాబోదు .

అఖండ భారత్ అనే గొడుగు కిందకి వచ్చిన టిబెట్ మరియూ భూటాన్ ల సంగతి కూడా పై న చెప్పినట్లే . వారికీ మనకు గల సంస్కృతీ సాంప్రదాయ పు లింకులే వారిని మన అఖండ భారత్ గొడుగు కిందకు తెప్పించింది .టిబెట్ సంగతికి వస్తే ఇది ఎప్పుడూ కూడా ఇండియా కు చెంది నది కాదని , ఇది చైనా కు చెందిన దేశము అని 1950 లలో భారత దేశమే అధికారకంగా ఒప్పుకున్నది . ఇక భూటాన్ విషయానికి వస్తే ఇది కూడా ఎప్పుడూ బ్రిటిష్ ఇండియా వారి పాలనలో లేదు . కానీ బ్రిటిష్ వారి సలహాలతో ఆ రాజ్యము నడిచింది అంతే .


ఇక అఖండ భారత్ అనే గొడుగు కిందకి వచ్చిన బర్మా లేదా ఇప్పటి మయాన్మార్ - గురించి ఏమిటంటే - వారికీ మనకూ గల సంస్కృతీ సంప్రదాయపు లింకులు వారిని మన అఖండ భారత్ గొడుగు కిందకు తెప్పించటం తో పాటు , వేరే ఇంకొన్ని కారణాలు కూడా వున్నాయి . బ్రిటిష్ వారు బర్మా దేశము మీద అనేక యుద్ధాలు చేసి ఆ దేశాన్ని బ్రిటిష్ ఇండియా వారి యొక్క
నిర్వహణలో వున్నా భూభాగంగా మార్చారు . ఈ బర్మా దేశము భారత ఉపఖండములో బ్రిటన్ యొక్క అధికారము అంతమైన చోటుగా గుర్తింపు పొందింది . 1824 to 1937 వరకూ బర్మా బ్రిటిష్ ఇండియా వారి పాలనలో వుంది . ఆ తరువాత 1937 ఏప్రిల్ 01 నుండీ ఈ బర్మా బ్రిటిష్ ఇండియా వారి పాలనా నుండి తొలగించబడి బ్రిటన్ రాణి యొక్క పాలన కిందకు పోయింది .బర్మా January 4, 1948 న బ్రిటన్ నుండి స్వాతంత్రం పొందింది .అనగా బర్మా భారత్ కి సంభందము లేని దేశము అనేకాదా ?
ఇంతటితో అఖండ భారత్ మీద నా వివరణ పూర్తి ఐంది . అయినా ఇంకో రెండు వ్యాసాలు వున్నాయి
రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

అఖండ భారత్ **- 06 15-11-25**

అఖండ భారత్ ఐదో భాగముతో అంతా ముగిద్దాము అనుకున్నాను కానీ ఇంకొన్ని విశేషాలు మిగిలి వున్నాయి అనిపించింది .
ఒకనాటి అశోకుని సామ్రాజ్యాన్ని చూపుతూ - భారత ప్రభుత్వము "Akhand Bharat" (Undivided India). అనే కుడ్య చిత్రాన్ని May 28, 2023, భారత దేశపు క్రొత్త పార్లమెంట్ లో ప్రదర్శనకు ఉంచింది . కుడ్య చిత్రము అంటే నేరుగా రాతి గోడ మీద చెక్కబడిన చిత్రము . ఇది ఎక్కడో పురాతన తవ్వకాలలో దొరికినది కాదు . ఈ రోజులలోనే తయారు చేసినది /చేయించినది .

దీని ఆధారంగా నే అఖండ భారత్ అన్న పదము మళ్ళీ పురుడు పోసుకున్నది .
ఈ కుడ్య చిత్రములో అశోకుని కాలం నాటి భారత భూభాగపు/ రాజ్య విస్తృతి కి చెందిన వివరాలు ఉంటాయి ఈ చిత్రము లో నేటి నేపాల్, పాకిస్తాన్ , బాంగ్లాదేశ్ లోని భూభాగాలు భారత్ కలిసి ఉన్నట్లు చూపబడింది .దీనిపై నేపాల్ చాల తీవ్రంగా స్పందించింది . అప్పుడు భారత దేశము - " ఆచిత్రం లో మౌర్య సామ్రాజ్యము యొక్క విస్తృతి మరియూ - భారతీయ తత్వము - ఆలోచన తీరు ఎంత వరకూ ప్రయాణించి, ఎందరు ప్రజలను ప్రభావితం చేసిందో చూపటానికి మాత్రమే రూపొందించటం జరిగిందని , ఈ చిత్రం అఖండభారత భూభాగాలను చూపే పోలిటికల్ మ్యాప్ లాంటిది కాదు అని వివరణ ఇచ్చింది . కాబటికి అధికార రీత్యా అఖండ భారత్ లేదు.
పైకుడ్య చిత్రంలో - Taxila (తక్షశిల):ను చూపారు. అది ఇప్పటి పాకిస్తాన్లో వుంది . రొండొది లుంబిని : ఇప్పటి నేపాల్ లో వుంది . మూడోది ఐన కపిలవస్తు : ఇప్పటి నేపాల్ లో వుంది . హస్తినాపురం , మథుర , మరియూ కురుక్షేత్ర అనే పౌరాణిక పట్టణాలు కూడా ఈ కుడ్య చిత్రంలో వున్నాయి : సౌత్ ఇండియా లో వున్నా కాంచీపురం మరియూ అమరావతి అనే నగరాలను కూడా ఈ కుడ్య చిత్రం లో చూపాబు . ఈ కుడ్య చిత్రపు ఫోటోను పట్టి అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి యేనని మహారాష్ట్ర లో ని అమరావతి కాదని నాకు అనిపించింది. మా వూరు అమరావతి. దీనికి ఇంత గొప్ప తనం లభించినందుకు సంతోషించాను . ఈ చిత్రంలో నలంద ను కూడా చూపారు . ఇదికాక సింధు అంటే ఇండస్ నది ప్రాంతాన్ని కూడా చూపారు . ఇప్పుడిది Pakistan లో వున్నది .
ప్రాగ్జ్యోతిషపుర : అనగా నేటి గౌహతి ,వైశాలి , పాట్లిపుత్ర : సౌరాష్ట్ర , ఉజ్జయిని , అవంతి : పట్నాలు కూడా ఈ కుడ్యచిత్రంలో చూప బడినాయి

మొత్తము మీద ఈ కుడ్య చిత్రం అశోకుని చే ఎలబడిన భూభాగాలను చూపుతుంది . ఈ చిత్రం లో ఆఫ్గనిస్తాన్ భూ భాగం కూడా చూపబడింది . ఇట్లా గా అఖండ భారత్ అనేది అశోకుని పాలన గురించీ , రెఫెర్ చేస్తూ ఉంటుంది.
ఆఫ్గనిస్తాన్ కు 1919 లోనూ--- పాకిస్తాన్ కు 1947 లోనూ బ్రిటిష్ వారు స్వతంత్రం ఇచ్చారు కనుక- అది ఆఫీసియల్ కనుక - తిరిగి వెన్నక్కు పోదు కానుకా - వారు ఈ కుడ్యచిత్రాన్ని పట్టించుకోలేదు వ్యతిరేకించ లేదు . కానీ నేపాల్ మొదటి నుండీ స్వతంత్రంగా వున్నా దేశము కాబట్టి - ఇప్పుడు ఈ కుద్య చిత్రం వాళ్ళ వారి స్వాతంత్యానికి ఏమూల నుండీ భంగము వాటిల్లుతుందో అనే భయంతో వారు ఈ కుడ్య చిత్రాన్ని వ్యతిరేకించారు.
దీని మీద భారత ప్రభుత్వపు మినిస్ట్రీ అఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్ -- నేపాల్ కి ఓ ఐ ఒక వివరణ ఇస్తూ అది కేవలము ఓ కళాఖండము మాత్రమేనని - రాజకీయ పరమైన మ్యాప్ లాంటిది కాదని చెప్పింది .మ్యాప్ కానిది ఈనాటి సృష్టి ఐన ఓ కళాఖండము ఆధారంగా మనము అఖండ భారత్ యొక్క పూర్వాపరాలు చెప్పుకోవాలిసి వచ్చింది.
రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి


पुरुषपुर
मानसेहरा
तक्षशिला
उत्तरापथ
कालसी
सिन्धु
कुरुक्षेत्र
हस्तिनापुर
श्रावस्ती
लुबिनी
लौरिया
वैशाली
मथुरा
विराटनगर
कपिलवस्तु
कोशल
नालंदा
कामरूप
सौवीर
कौशाम्बी
कुशीनगर
पाटलिपुत्र
राजगृह
चंपानगरी
प्राग्ज्योतिषपुर
अवंती
प्रयाग
सारनाथ
सौराष्ट्र
बोधगया
मगध
पुण्ड्र
उज्जयिनी
सांची
विदिशा
गिरिनगर
वंग
प्रतिष्ठान
ताम्रलिप्ति
शूर्पारक
तोसली
समापा
दक्षिणापथ
कलिंग
मस्की
दंतपुर
अमरावती
कोपबल
सुवर्णगिरि
सतियपुत्र
सिद्धपुर
कांचीपुरम
केरलपुत्र
चोल
पाण्ड्य

.అఖండ భారత్ యొక్క కుడ్య చిత్రం



రైటర్ - నలభై ఏండ్ల వయసులో

—------ ది ఎండ్ —-----